క్లుప్తంగా

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు



కంభం - కనిగిరి రహదారిలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై మాధవరావు

హనుమంతునిపాడు: మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై మాధవరావు హెచ్చరించారు. సోమవారం కంభం కనిగిరి రహదాలో వాహణ తనిఖీ చేశారు. హెల్మెంట్ లేకుండా బైక్ నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అయోడిన్ లోపంపై కళాజాత



మర్రిపూడిలో ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

మర్రిపూడి: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సోమవారం ఐజీడీ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో విజయవాడ కళాబృందం సభ్యులు కళాజాత నిర్వహించారు. వారు మాట్లాడుతూ అయోడిన్ లోపంలో వల్ల విద్యార్థులు, గర్భిణులకు తలనొప్పి, నీరసం, తలతిరగడం, హుషారుగా లేకపోవడం తదితర సమస్యలతో ఇబ్బందులు పడతారని.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



గార్లపేటలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మర్రిపూడి: మండలంలోని గ్రార్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తూగుట్ల బిక్షాల్ రెడ్డి ఆధ్వర్యంతలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయుడు శ్రీరాం మురళి రామానుజం సంఖ్య అయిన 1729 ప్రాముఖ్యతను వివరించారు. వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. స్వర్ణలత, రమాదేవి, రమేష్, గౌస్‌బాషా, రవి పాల్గొన్నారు.

వైభవంగా సహస్ర కలశాభిషేకం



కార్యక్రమంలో వందలాదిగా పాల్గొన్న భక్తులు

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో సోమవారం వేద పండితుల ఆధ్వర్యంలో సహస్ర కలశాభిషేక మహోత్సవం అత్యంత కన్నుల పండుగగా జరిగింది. వైఖానస ఆగమ శిరోమణి పి. శ్రీధర్ భట్టాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వారికి కలశారాధన, శాంతి హోమం, మహాపూర్ణాహుతి నిర్వహించి తరువాత సహస్ర కలశాలతో అభిషేకం నిర్వహించారు. వాసవి ధార్మిక సేవాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేలాదిమంది పాల్గొన్నారు.

సస్యరక్షణతో తెగుళ్ల నివారణ



బల్లిపల్లిలో మిరప తోట పరిశీలిస్తున్న హెచ్‌ఓ అంజలీబాయి

కనిగిరి రూరల్ (హనుమంతునిపాడు): మిరప రైతులు సస్యరక్షణ చర్యలతోనే 90 శాతం నివారించ వచ్చునని కనిగిరి డివిజన్ ఉద్యాన వనశాఖ అధికారి ఎం.అంజలీబాయి అన్నారు. సోమవారం కనిగిరి మండల పరిధిలో బల్లిపల్లి గ్రామంలో రైతుల సాగు చేసిన మిరప పంటలను పరిశీలించారు. బ్యాంక్ ద్వారా పంట సాగు లోను తీసుకొని బీమా ప్రీమియం చెల్లించ వచ్చున్నారు. ఎంపీఇఓ, వెంకటసుబ్బయ్య, వీఏఏలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా హనుమంతరావు

హనుమంతునిపాడు: మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా చెక్కా హనుమంతరావు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు. సోమవారం వేములపాడు సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘ కార్యాలయంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక కార్యక్రమం జరిగింది. సంఘ సభ్యులు చెక్కా హనుమంతరావుని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించి ఎన్నుకున్నారు. సభ్యులుగా పొట్టి సత్యం, కసుమర్లపుడి మోహన్, కాలపాకుల నారాయణ, ఆకుతోట శ్రీను, చెక్కాకేశవరావు, కసుమర్లపుడి శ్రీకాంత్, టంగుటూరి త్రిమూర్తులు ఎంపికయ్యారు. కార్యక్రమానికి ఆ సంఘ పెద్దలు కనిగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ మనోహర్ రావు, ఐవీ నారాయణ, జింటకుర్తి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం

- టంగుటూరు మండలంలో అడుగడుగునా చెత్తాచెదారం
- సీజనల్ వ్యాధులతో బెంబేలెత్తుతున్న ప్రజలు
- పందుల స్వైర విహారం
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు

టంగుటూరు:

కొండపి నియోజకవర్గంలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వర్షాలకు ఇప్పటికే సీజనల్ వ్యాధులతో సతమతమవుతుంటే మరో పక్క గ్రామాల్లో పరిశుభ్రత లేకపోవడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఏ గ్రామంలో చూసినా చెత్తా చెదారం, పందులు, ఇతర వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. మండలంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎటుచూసినా మురుగు గుంటలు, చెత్త కుప్పలే కనిపిస్తున్నాయి. రోడ్ల వెంబడి జంతు కళేబరాలతో దారుణమైన దుర్వాసన వస్తోంది. టంగుటూరు, ఆలకూరపాడు, పొందూరు, మల్లవరప్పాడు, సూరారెడ్డిపాలెం గ్రామాల్లో పిల్లలకు, ప్రజలు రోగాలబారిన పడి ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. వీటిలో అనేక గ్రామాల్లో రోడ్ల వెంబడి చెత్తాచెదారం దర్శనమిస్తోంది. వీటితో పాటు అనేక గ్రామాల్లో ఇప్పటికీ రోడ్లు వేయకపోవడానికి తోడు డ్రైనేజీ వసతి సక్రమంగా లేకపోవటంతో మురుగు నీరు పారుదల లేక గృహాల మధ్య తిష్టవేస్తున్నాయి. దోమలు వ్యాప్తి చెందటంతో బాధిత గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. ఉన్న సమస్యలు చాలవన్నట్లు అనారోగ్యంతో మత్యువాతపడిన మూగజీవాల కళేబరాలను స్థానికుల గృహాలకు సమీపంలోని రోడ్ల వెంబడి విసిరేస్తునారు. వాటి నుంచి వచ్చే దుర్వాసనతో నానా తిప్పలు పడుతున్నారు. అలాంటి గ్రామాల్లోకి అడుగు పెట్టాలంటే అరకిలోమీటరు ముందుగానే ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.



టంగుటూరు బీసీ కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంతో సంచరిస్తున్న పందులు

బెంబేలెత్తిస్తున్న సీజనల్ వ్యాధులు

టంగుటూరు మండలంలో పారిశుద్ధ్యం పడకేయటంతో ప్రజలు సీజనల్ వ్యాధుల దెబ్బకు భయపడుతున్నారు. ఇటీవల మండలంలో డెంగీ, మలేరియా, ఇతర సీజనల్ జ్వరాలతో మంచాన పడిన ప్రజలు అనేక మంది గ్రామాల్లో ఉన్న సమస్యల కారణంగా మరే ఇతర రోగాలు వస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. టంగుటూరులో కోడి మాంసం వ్యాపారులు వ్యర్థాలను రోడ్ల వెంబడి పడేస్తున్నారు. వర్షాలు పడిన సమయంలో ఆ వ్యర్థాలు మొత్తం రోడ్లపైకి చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. అలాగే వాటి నుంచి వచ్చే దుర్వాసన ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది.



టంగుటూరులో వాణి నగర్‌లో గృహాల మధ్య మురుగు నీరు

పట్టించుకోని అధికారులు

పారిశుద్ధ్యం అధ్వానంగా ఉన్నా పంచాయతీ సిబ్బంది పట్టించుకోవటం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు సమస్య మరింత ఎక్కువైంది. వర్షాలు పడిన సమయంలో అనేక గ్రామాలు మురుగునీటిలో తాండవమాడాయని అయినప్పటికీ పంచాయతీ సిబ్బంది కనీస చర్యలు చేపట్టలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషజ్వరాలు ప్రబలుతున్నా గ్రామాల్లో సున్నం, బ్లీచింగ్ చల్లిన పాపానపోలేదని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పారిశుద్ధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



టంగుటూరు చెల్లెమ్మతోటలో పారుతున్న మురుగు నీరు

ఇస్సాకు మృతికి నివాళి అర్పించిన దద్దాల



ఇస్సాకు మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పీసీపల్లి: వైఎస్సార్ సీపీ మాజీ జెడ్పీటీసీ కోంద్రు రాణెమ్మ భర్త కోంద్రు ఇస్సాకు (90) అకాల మరణం చెందడంతో సోమవారం ఉదయం ఆయన మృత దేహాన్ని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు గోపవరపు బోర్రా రెడ్డి, పోలు జయరామిరెడ్డి, ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, ఎంపీటీసీ గుంటగాని భాస్కర్, మూలే రాజశేఖర్ రెడ్డి, లింగాలదిన్నె నరసింహారెడ్డి, నరాల కొండారెడ్డి, శీలం సుదర్శన్, మేకల మాల్యాద్రి, సర్పంచ్ పరిమి వెంకట్రావు, సర్పంచ్ బాలసాని మోహన్, మాజీ సర్పంచ్ ఎర్రంరెడ్డి మోహన్ రెడ్డి, నడికోట్టి వెంకటరెడ్డి, పులి వెంకటేశ్వర రెడ్డి, వెలిగండ్ల మండలం నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు..

త్వరితగతిన భూ సమస్యల పరిష్కారం



డీజీ పేటలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ మంజునాథరెడ్డి



వాలిచర్లలో మాట్లాడుతున్న తహసీల్దార్

సీఎస్‌పురం(పామూరు): భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మంజునాథరెడ్డి అన్నారు. మండలంలోని డీజీ పేటలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. 28 అర్జీలను స్వీకరించారు. సర్వేయర్ బ్రహ్మారెడ్డి, వీఆర్ఓ ఓబుల్‌పతి, షేక్ ఖాజారఫి, సచివాలయ సర్వేయర్ గురుప్రసాద్, ఎంపీటీసీ మితికల ప్రభావతి, సర్పంచ్ ఊటుకూరి సుదర్శన్, మితికాల గురవయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుకు 48 అర్జీలు

హనుమంతునిపాడు: మండల పరిధి వాలిచర్లలో జరిగిన రెవెన్యూ సదస్సులో మొత్తం 48 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ దిలీప్ కుమార్ తెలిపారు. వచ్చిన అర్జీలు పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సానికొమ్ము తిరుపతరెడ్డి, దేవిరెడ్డి రాజా, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, దేవ కరుణమ్మ, సర్పంచ్ కత్తి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

పామూరు: భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బీవీ రమణారావు పేర్కొన్నారు. మండలంలోని బోడవాడ, మాలకొండాపురంలో సోమవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తహసీల్దార్ బీవీ రమణారావు, ఎన్‌డోమెంట్ ఏసీ పానకాలరావులు ప్రజల నుంచి 26 అర్జీలు స్వీకరించారు. ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, మాజీ జెడ్పీటీసీ యం.హుస్సేన్‌రావు, సర్పంచ్ దాసరి చినమాలకొండయ్య, వీఆర్ఓ షేక్ రఫీ, డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, సర్వేయర్ మానస, దండిబోయిన మల్లికార్జున, కోటిలింగం, రమణయ్య పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపు దారుణం

పామూరు: పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్ సెంటర్‌లో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాశే శంకర్ మాట్లాడుతూ టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యుత్ చార్జీలను పెంచబోమని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన ఆరు మాసాలకే పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందన్నారు. తక్షణం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈసందర్భంగా విద్యుత్ బిల్లులను దహనం చేశారు. చల్లా వెంకటేశ్వర్లు, రబ్బాని, తిరుపతమ్మ, రమణయ్య, సుబ్బారావు, రత్తమ్మ, ఖాసీంసాహెబ్, సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పామూరులో విద్యుత్ బిల్లులను దహనం చేస్తున్న నాయకులు

సీపీఎం 27వ రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయండి

గుడ్లూరు: నెల్లూరులో ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో జరుగనున్న సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గుడ్లూరు, లింగసముద్రం ఏరియా కమిటీ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం గుడ్లూరు ఏరియా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా అంటే పోరాటాల పురిటి గడ్డ అని, భరతమాత ముద్దుబిడ్డ కామ్రేడ్ సుందరయ్య, పేదల పెన్నిధి కామ్రేడ్ జక్కా వెంకయ్య, పేదలకు అతి తక్కువగా వైద్యం అందించే వైద్యులు రామచంద్రారెడ్డి, జెట్టి శేషారెడ్డి వంటి యోధులు పుట్టిన గడ్డ అన్నారు. 40 సంవత్సరాల క్రితం రాష్ట్ర మహాసభలకు అతిథ్యం ఇచ్చి జయప్రదంగా మహాసభలను జరిపిన చరిత్ర నెల్లూరుకు ఉందన్నారు. ఈ మహాసభలు ముగింపుగా ఫిబ్రవరి మూడో తేదీన వేలాది మందితో ఎర్రదండు కవాతు చేస్తామన్నారు. బహిరంగ సభలో సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ బేబి, బీవీ రాఘవులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, సీపీఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు రమేష్ తదతరులు పాల్గొంటారని తెలిపారు. గుడ్లూరు సీపీఎం కార్యదర్శి గుత్తి మల్లికార్జున, నాయకులు దామా కృష్ణయ్య, కొమరగిరి అంజయ్య, పాలకుర్తి నాగేశ్వరరావు, పాలకీర్తి సైదులు, డి.బాలకోటయ్య, చేవూరు సీపీఎం కార్యదర్శి ఇరువురి బ్రహ్మయ్య, డి.పిచ్చయ్య, వర్దినేని సిద్దయ్య, కొమరగిరి నాగేశ్వరరావు, నేలకూరి తిరుపాలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీవీ వెంకటేశ్వర్లు

దళితవాడ పక్కనే మద్యం షాపు తొలగించాలి

వలేటివారిపాలెం: మండలంలోని పోకూరు పంచాయతీలోని అంబేడ్కర్ నగర్ పక్కనే ఏర్పాటు చేసిన మద్యం షాపుని తొలగించాలని సీపీఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ డిమాండ్ చేశారు. దీనిపై పోకూరు గ్రామంలోని దళితవాడలో మహిళలతో సోమవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. కుమార్ మాట్లాడుతూ మహిళలు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నా ఎక్సైజ్ ధికారులకు, ప్రజా ప్రతినిధులకు పరిగణనలోకి తీసుకోరా అని ప్రశ్నించారు. సీపీఎం వలేటివారిపాలెం మండల నాయకులు దువ్వూరి జాన్, పోకూరు ఎంపీటీసీ సలహాదారులు నూకతోటి వీరనారాయణ, నాయకులు సాదు చెన్నకేశవులు, పత్రై భాస్కర్‌రావు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమం జిల్లా నాయకులు గుండ్లతోటి మాధవమూర్తి, గ్రామస్తులు జగదీష్, వినోద్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నారాయణస్వామి రథోత్సవం

సీఎస్‌పురం (పామూరు): ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో సోమవారం స్వామివారి ఉత్సవమూర్తికి రథోత్సవ సేవ వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి ఆలయంలో అర్చకులు మంకాల శివ ప్రసాద్‌శర్మ విశిష్ట పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ ఎస్‌జీఆర్.నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆదాయం రూ.93 వేలు

ఆలయానికి ఆదివారం రూ.93,245 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ ఎస్‌జీఆర్. నరసింహబాబు సోమవారం తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్ల అమ్మకం ద్వారా రూ.45,330, లడ్డూ ప్రసాదాల అమ్మకం ద్వారా రూ.22,940, ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదానం పథకం నిర్వహణకు విరాళాలుగా రు.24,975 వచ్చినట్లు ఈఓ తెలిపారు.



నారాయణస్వామి ఉత్సవమూర్తికి రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

జాతీయ నెట్‌బాల్ పోటీలకు సీఎస్‌పురం విద్యార్థి



నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

సీఎస్‌పురం(పామూరు): జాతీయస్థాయి నెట్‌బాల్ సబ్‌జూనియర్ విభాగం పోటీలకు సీఎస్‌పురం జెడ్పీ హెచ్ఎస్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థి బొర్రాజు విష్ణు ఎంపికయ్యాడు. కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ సబ్‌జూనియర్ విభాగంలో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి బొర్రాజు విష్ణు, 9వ తరగతి విద్యార్థి చింతం గౌతమ్‌లు విశేష ప్రతిభకనబరిచారు. వీరిలో తమిళనాడులో జరుగనున్న జాతీయస్థాయి పోటీలకు విష్ణు ఎంపికై నట్లు హెచ్‌ఎం తెలిపారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు.

క్యారమ్స్‌లో జిల్లా జట్లు సత్తా



విజేతలుగా నిలిచిన క్రీడాకారులు

సింగరాయకొండ: మండలంలోని పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి క్యారమ్స్ అండర్-14,17,19 బాల,బాలికల విభాగాల్లో ప్రకాశం క్రీడాకారులు తమ సత్తా చాటి అత్యధిక మెడల్స్ సాధించారు. రెండురోజుల పాటు జరిగిన ఈ పోటీల ముగింపు కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎండీ హజీరా బేగం మాట్లాడుతూ ఈ పోటీల్లో రాష్ట్రం లోని ఉమ్మడి జిల్లాలో విజయనగరం, శ్రీకాకుళం తప్ప మిగిలిన 11 జిల్లాలు పాల్గొన్నాయన్నారు. ఈ పోటీలో ప్రకాశం క్రీడాకారులు అత్యద్భుత ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారన్నారు. హెచ్‌ఎం డీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలు మా పాఠశాలలో జరగటం గర్వంగా ఉందన్నారు. మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు.

అండర్-14లో బాలుర విభాగం

కె. జీవన్‌కుమార్, కె. రాజేష్(ప్రకాశం), జె. నిషాల్(వైజాగ్), కె. నరసింహ(కడప), బాలికల విభాగంలో కె. సోని(ప్రకాశం), ఎస్‌వి. హేమశ్రీ(గుంటూరు), బి వెంకటేశ్వరమ్మ(ప్రకాశం), ఐ మృధు (వైజాగ్)

అండర్-17 బాలుర విభాగం

కె. చందు, కె. సిద్దు, కె. వెంకట సాయికుమార్(ప్రకాశం), సీహెచ్ స్టిజెనీపాల్ (గుంటూరు)

బాలికల విభాగంలో..

టి. గంగోత్రి, షేక్ మోబీరా (ప్రకాశం), షేక్ గఫ్రీనా (నెల్లూరు), కె. అగన్య(ప్రకాశం)

అండర్-19 బాలుర విభాగం

షేక్ మస్తాన్, పి. పవన్‌కుమార్, టి. అశోక్ (ప్రకాశం), బి. యోనస్ (గుంటూరు), బాలికల విభాగంలో ఎస్. ప్రియదర్శిని (వైజాగ్), కె. హరిత(నెల్లూరు), జి. దేవిక(వైజాగ్), ఇ. మహి(నెల్లూరు) విజేతలుగా నిలిచారు.

అక్రమాలకు పాల్పడితే కేసులు



పొన్నలూరులో మాట్లాడుతున్న డీటీ శివరామకృష్ణ

పొన్నలూరు: రేషన్ బియ్యం పంపిణీ అక్రమాలకు పాల్పడితే 6ఏతో పాటు క్రిమినల్ కేసులు బనాయిస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శివరామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఎండీయూ ఆపరేటర్లకు, డీలర్లకు సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. డీటీ మాట్లాడుతూ రేషన్ సరుకులకు సంబంధించి డీడీలు సకాలంలో కట్టాలన్నారు. రేషన్ షాపు దగ్గర తప్పకుండా బోర్డు, అనుమతి పత్రం ఉండాలన్నారు. పంపిణీలో అవకతవకలకు పాల్పడటంతో పాటు ఎండీయూ వాహనాల్లో అక్రమంగా బియ్యం తరలిస్తే క్రిమినల్ కేసుతో పాటు పీడీ యాక్ట్ ఓపెన్ చేస్తారన్నారు. ఎండీయూలు, డీలర్లు పాల్గొన్నారు.

కట్టడాలు ధ్వంసం

సింగరాయకొండ: మండలంలోని ఊళ్లపాలెం రోడ్డులో గల స్థలంలో ఉన్న కట్టడాలను అక్రమంగా జేసీబీతో తొలగించారంటూ సోమవారం ఆర్. పద్మావతి, ఆమె అనుచరలు ఇద్దరిపై మారం వెంకారెడ్డి కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ వారు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఎస్సై బి. మహేంద్ర తెలిపారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

నిబంధనలు పాటించని కళాశాలలను సీజ్ చేయాలి

కందుకూరు రూరల్: ప్రభుత్వ నిబంధనలకు పాటించని కళాశాలలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండల కనుమళ్ల వద్ద ఉన్న మలినేని లక్ష్మయ్య ఇంజినీరింగ్ కళాశాలలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని గతంలో ప్రచారం జరగడంతో దాని పేరు మార్చు మలినేని సుశీలమ్మ మహిళా కళాశాలగా ఏర్పాటు చేశారన్నారు. కళాశాలలో ఫీజులు దందా చేస్తున్నారన్నారు. అదే విధంగా మలినేని సుశీలమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాల క్యాంపస్‌లో అనుమతులు లేకుండా ఢిల్లీ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ పేరుతో స్కూల్ నిర్వహించి విద్యార్థుల వద్ద తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజులువసూళ్లు చేస్తున్నారని తెలిపారు. గతంలో మలినేని లక్ష్మయ్య ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా, ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలకు వెళ్తే పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తామని యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇంజినీరింగ్ కళాశాల క్యాంపస్‌లో ఇంటర్నేషనల్ స్కూల్‌ని నడపడం అదే విధంగా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి మలినేని సుశీలమ్మ ఇంజినీరింగ్ కళాశాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

10వ తరగతి మోడల్ పేపర్ల పంపిణీ

కందుకూరు: ప్రతి విద్యార్థి తన వ్యక్తిగత జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు నిరంతరం శ్రమించాలని సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ సూచించారు. వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు సోమవారం ఆమె పరీక్ష మోడల్ పేపర్‌లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను చేరుకున్నప్పుడు కుటుంబ సభ్యుల ఆశలను నెరవేర్చిన వారు అవడంతో పాటు, సమాజంలో మంచి గుర్తింపు పొందుతారని సూచించారు. వచ్చే ఏడాది మార్చిలో జరిగే 10వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించేందుకు ఈ మోడల్ పేపర్లు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల చదువుకు, అభివృద్ధికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్న వరల్డ్ విజన్ సంస్థను అభినందించారు. ఎంఈఓ కె. సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వచ్చే పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. వరల్డ్ విజన్ సంస్థ మేనేజర్ కె. మెషయా, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వై పుల్లయ్య, వలంటీర్లు బి. శివకృష్ణ, భారతి, శ్రీదేవి, మమత తదితరులు పాల్గొన్నారు.